# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :54 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 18-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## గులకరాయి ఘటన భద్రతా వైఫల్యం

విజయవాడ,ముఖ్యమంత్రిపై రాయి దాడి కేసులో పోలీసులు దర్యాప్తుపై ఎన్నో అనుమానాలు కలుగుతున్నాయని విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని తెలిపారు. ఇది ముమ్మాటికీ భద్రతా వైఫలమేనని అన్నారు. దీనిని విపక్షాల మీదకు నెట్టాలని చూడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి వెళ్లే మార్గంలో కరెంటు ఎందుకు కట్ చేశారో ఇప్పటి వరకూ స్పష్టం చేయలేదన్నారు. రాష్ట్ర డీజీపీ, విజయవాడ పోలీస్ కమిషనర్ వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణం డీజీపీని విజయవాడ పోలీస్ కమిషనర్‌ని వెంటనే మార్చేయాలన్నారు. కొంతమంది పోలీస్ అధికారులు ప్రతిపక్ష నాయకుల గొంతులు కోయడానికా ఉందని ప్రశ్నించారు. 12 వందల మంది పోలీసులు పహారా పెట్టుకున్నప్పటికీ.. ముఖ్యమంత్రి భద్రతకు కలిగిన వైఫల్యాన్ని ప్రతిపక్ష నాయకుల మీదకి నెట్టడానికి బుద్ధి ఉండాలని కేశినేని చిన్ని మండిపడ్డారు. అన్యం పుణ్యం తెలియని పది మంది బీసీ యువకులను అరెస్ట్ చేశారన్నారు. బోండా ఉమని ఈ కేసులో ఇరికించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ



అయోధ్య,ఏప్రిల్17: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్ధరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం. ఈ జ్ఞాపకాలు ఇప్పటికీ నాలో శక్తిని నింపుతాయి అని ప్రధాని ట్వీట్ చేశారు.

## భద్రాద్రిలో కళ్యాణం..కమనీయం



భద్రాచలం,ఏప్రిల్17: భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పొదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామ స్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కళ్యాణోత్సవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మంత్రి కొండా సురేఖ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు హాజరయ్యారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నర్సింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా కళ్యాణంలో పాల్గొన్నారు. రామయ్య కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీరామనామ స్మరణతో మిథులా స్టేడియం మారుమ్రోగింది. భక్తులంతా శ్రీరాముడి కళ్యాణాన్ని వీక్షిస్తూ పరవశించి పోయారు. సీతారామచంద్రుల కళ్యాణం కోసం మిథిలా కళ్యాణ మండపం లో 24 సెక్టార్స్ ఏర్పాటు చేశారు. 31 వేల మంది భక్తులు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే 1800 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. కాగా.. కళ్యాణోత్సవం సందర్భం గా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళ లాడుతోంది. గురువారం శ్రీ రామ పట్టాభిషేకం జరుగనుంది.

## రాజ్యాంగం మారుస్తామని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి

న్యూఢిల్లీ, రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీపై ఆరోపణలు చేస్తూ ప్రతిపక్షాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. 80సార్లు రాజ్యాంగానికి మార్పులు చేసిన పాపానికి కాంగ్రెస్ సూచనలంటూ ఆయన విమర్శలు గుప్పించారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యతిరేకతపై స్పందించారు. ప్రస్తుతం దేశంలో గాలి చూస్తుంటే బీజేపీ 370 సీట్లు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు 30కిపైగా సీట్లు గెలుచుకుంటాయన్నారు. దక్షిణ భారతంలోనూ ఎన్డీయే విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కానున్నారన్నారు. మైనార్టీలు, దళితులను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.అయినా, విజయం సాధించలేరన్నారు. కేశవానంద భారతి కేసులో ఏడుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చలేమని తేల్చిచెప్పారు. 80 సార్లు మార్పులు చేసి రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన పాపానికి కారణమైన కాంగ్రెస్.. రాజ్యాంగం మారుస్తామని మాట్లాడింది. ప్రాథమిక సౌకర్యాలలో మార్పులు అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. ఈ దిశలో తాము పని చేస్తున్నాము. రోప్ వేలు, కేబుల్ కార్లు తయారు చేయాలన్నారు. విద్యుత్తుతో ప్రజా రవాణాను నడుపుతోంది.. మరిన్ని నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రానున్న రోజుల్లో మెట్రో రైళ్లను విస్తరించింది. భారతదేశంలో హైపర్ లూప్ టెక్నాలజీ ప్రవేశం చూశామని.. ప్రస్తుతం గ్రీన్‌డిసెంబర్ 2224 నాటికి దేశంలోని జాతీయ అమెరికాతో సమానంగా ఉంటోంది. చైనా, అమెరికాలను వదిలి ఐదేళ్లలో నెంబర్‌వన్ అవుతామన్నారు. రానున్న ఐదేళ్లలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, దేశం మరింత బలపడుతుందని చెప్పొచ్చు. పదేళ్ల సంవత్సరాల మహారాష్ట్రతో



సహా మంచి ఫలితాలను ఇస్తుంది. బీజేపీతో పాటు శివసేన (షిండే వర్గం), ఎన్‌సీపీ (అజిత్ వర్గం) ట్రిపుల్ కారణంగా ఉండటం వల్ల ఎన్‌డీఏ బలాన్ని పెంచారు. శివసేన ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చాలా మంది ఏకనాథ్ షిండే వెంట ఉన్నారని.. సహజంగా అదే నిజమైన శివసేన అన్నారు. ఈ సారి బారామతిలో కూడా ఎన్డీయే గెలుస్తుందన్న నమ్మకం. కేంద్ర సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని విపక్షాలు చెబుతున్నాయని.. ఇందులో తాము జోక్యం చేసుకోమని.. ఏజెన్సీలు తమపని చేస్తున్నాయి.నితిన్ గడ్కరీ ఎ రాజ్యాంగం మారుస్తామని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి : నితిన్ గడ్కరీ నితిన్ గడ్కరీ ఎ రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీపై ఆరోపణలు చేస్తూ ప్రతిపక్షాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. 80సార్లు రాజ్యాంగానికి మార్పులు చేసిన పాపానికి కాంగ్రెస్ సూచనలంటూ ఆయన విమర్శలు గుప్పించారు.

## బీజేపీ 150 సీట్లు మించి గెలువలేదు..రాహుల్ గాంధీ



లక్నో: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఘజియాబాద్ లో ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ అసలు సమస్యలపై ప్రధాని మాట్లాడరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.'ఎన్ని గెలుస్తామో ముందే జోష్యం చెప్పలేనని, 15-20 రోజుల క్రితం బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో 180సీట్లు గెలుస్తుందని అనుకున్నానని, అయితే బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుందని రిపోర్ట్‌లు వచ్చాయన్నారు బీజేపీ కేవలం 150 సీట్లలో మాత్రమే గెలుస్తుందనే అన్ని రాష్ట్రాల నుంచి రిపోర్టులు అందాయన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని అంటూ ఉత్తరప్రదేశ్‌లో తమ కూటమి మంచి ఫలితాలు సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు..

కార్పొరేట్ల కోసమే మోడీ

గత పదేళ్లలో ప్రధాని మోడీ నోట్ల రద్దు చేశారన్నారు. బడా వ్యాపారవేత్తల కోసం తప్పుడు జీఎస్టీ అమలు చేసి ఉపాధి తగ్గించారని మండి పడ్డారు. యువతకు ఉపాధి కోసం తాము 23 విప్లవాత్మకమైన ఆలోచనలు చేశామన్నారు రాహుల్. ఉత్తరప్రదేశ్‌లోని గ్రాడ్యుయేట్లు, డిప్లొమా చేసిన వారికి అప్రెంటిస్‌షిప్ హక్కును కల్పిస్తామని భరోసా ఇచ్చారు.. యువత బ్యాంకు ఖాతాలో ఏడాదికి లక్ష రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. కోట్లాది మంది యువతకు ఈ హక్కులు కల్పిస్తామన్నారు.. పేపర్ లీకులు జరగకుండా చట్టం చేస్తాం' అని తెలిపారు.

ప్రధాని మోడీ అవినీతికి ఛాంపియన్

ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడి పథకమని అన్నారు రాహుల్. అదేవిధంగా అవినీతిలో ప్రధాని మోడీ ఒక ఛాంపియన్ అని మండిపడ్డారు. ప్రధాని స్క్రిప్ట్ ఆధారంగా ఇంటర్వ్యూలో మాట్లాడారని ఎద్దేవా చేశారు. 'కొన్ని రోజుల కిత్రం ఓ ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ మాట్లాడుతూ%ొ% అందులో ఎన్నికల బాండ్ల గురించి ప్రస్తావించారు. ఎ?న్నికల బాండ్లు రాజకీయాల్లో పారదర్శకత కోసం తీసుకువచ్చామని సమర్థించుకున్నారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసింది. పారదర్శకత కోసమే అయితే బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారి పేర్లు ఎందుకు దాచారు. ఏయే తేదీల్లో విరాళాలు అందజేశారో ఎందుకు దాచారు' అని నిలదీశారు.

రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారు..

'ఈ ఎన్నికలు భావజాలానికి సంబంధించిన ఎన్నికలు. ఒకవైపు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్‌ఎస్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తుండగా, మరోవైపు భారత కూటమి, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయని రాహుల్ గాంధీ వివరించారు.. ఎన్నికల్లో 2-3 పెద్ద సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం అతిపెద్దది.. ద్రవ్యోల్బణం రెండవది, కానీ బీజేపీ దృష్టిని మళ్లించడంలో బిజీగా ఉంది. సమస్యలపై ప్రధాని కానీ, బీజేపీ కానీ మాట్లాడడం లేదన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో అమేథీ, రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, 'ఇది బీజేపీ వ్యక్తి నుంచి వచ్చిన ప్రశ్న, చాలా బాగుంది.. నేను ఏ ఆదేశాన్ని ఇచ్చినా పాటిస్తాను' అని అన్నారు. మా పార్టీలో ఈ (అభ్యర్థుల ఎంపిక) నిర్ణయాలన్నీ సీఈసీ తీసుకుంటాయని అన్నారు.

## మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే.. దేశం 200 ఏళ్ల వెనక్కి వెళుతుంది



తమిళనాడు : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై తమిళనాడు ముఖ్యమంత్రి (తమిళనాడు ముఖ్యమంత్రి), డీఎంకే (డీఎంకే) అధినేత ఎంకే స్టాలిన్ (ఎంకే స్టాలిన్) తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశం 200 వెనక్కి వెళుతుందని.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా డీఎంకే అభ్యర్థి టీఆర్ బాలుకు మద్దతుగా శ్రీపెరంబుదూర్‌లో జరిగిన ర్యాలీలో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'కేంద్రంలో ప్రధాని మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశం 200 ఏళ్లు వెనక్కి వెళ్లిపోతుంది. చరిత్ర తిరగరాస్తుంది. అదే విధంగా సైన్స్ కూడా వెనక్కి వెళుతుంది. అప్పుడు మూఢనమ్మకాలతో కూడిన కథలకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ఆర్ఎస్ఎస్ నియమాలతో నిండిపోతుంది. అలా జరగకూడదంటే.. దీనికి వ్యతిరేకంగా ఓటు వేయడం ఒక్కటే ఆయుధం' అని.బీజేపీకి ఓటేస్తే తమిళనాడు శత్రువుకు వేసినట్లే అని స్టాలిన్ దుయ్యబట్టారు. 'బీజేపీకి ఓటేస్తే తమిళనాడు శత్రువులకు వేసినట్లే. అన్నాడీఎంకేకు ఓటు వేసిన రాష్ట్ర ద్రోహులకుట్లే' అని. ఏఐఏడీఎంకే, బీజేపీ పార్టీలు సహజ మిత్రపక్షాలు అని పిలిచేవారు, కానీ ఇప్పుడు అవి విడిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో మెజారిటీ అవసరమైతే బీజేపీకి మద్దతు ఇస్తారా అని మీడియా ఏఐఏడీఎంకేను ప్రశ్నించినప్పుడు.. ఎడప్పాడి కె. పళనిస్వామి అన్నాడీఎంకే మద్దతు ఇవ్వలేదని, 'వెయిట్ అండ్ సీ' అని సమాధానం చెప్పినట్లు స్టాలిన్ గుర్తు చేశారు. ఏఐఏడీఎంకే పార్టీ బీజేపీకి ఎప్పటికీ వ్యతిరేకం కాదని.. ఆ పార్టీకి ఓటేస్తే కమలం పార్టీకి వేసినట్లే అని ముఖ్యమంత్రి స్టాలిన్ దుయ్యబట్టారు.

## నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

హైదరాబాద్,ఏప్రిల్17: ఈనెల 18న ప్రపంచ వారసత్వ ఉత్సవాలు జరుగనున్నాయి. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొద ట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మాన్యుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆలయంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించింది. గతేడాది తొలిసారి భారీ స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## శ్రీరామనవమి వేళ ప్రధాని మోడీ ఎమోషనల్ ట్వీట్

న్యూఢిల్లీ,దేశ వ్యాప్తంగా శ్రీరామ నవమి ఉత్సవాలు కన్నులపండుగగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రామస్మరణతో గడిపేస్తున్నారు. రాజకీయ ప్రముఖులు సైతం శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఈ కోసం ప్రధాని మోడీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు. శ్రీరాముని కృప వల్లే ఈ ఏడాది అయోధ్యలో ప్రాణప్రతిష్ఠను చూడగలిగానని అన్నారు. మర్యాద పురుషోత్తముడి జీవితం, ఆశయా అభివృద్ధి చెందిన నిర్మాణానికి ఆధారాలు ఉన్నాయి. అయోధ్యలో నేడు మొదటి శ్రీరామనవమి వేడుక జరుగుతున్న దృష్ట్యా మోడీ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ చేశారు. "శ్రీరామ నవమి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న నా కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు. నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయింది. శ్రీరాముని కృప వల్లే నేను ఈ ఏడాది లక్షలాది మందితో కలిసి అయోధ్యలో ప్రాణప్రతిష్ఠను వీక్షించాను. ఆ క్షణాలు ఇప్పటికీ నా మదిలో శక్తిని నింపుతున్నాయి. అయోధ్య మందిరంలో రామ్‌లల్లా కొలువుదీరిన తర్వాత జరుగుతున్న తొలి రామనవమి



## సంపాదకీయం

గురువారం 18-04-2024

# యుద్ధం దౌత్యం!

సిరియాలో తమ స్థావరంపై దాడిచేసినందుకు ప్రతీ కారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై300లకు పైగా డ్రోన్‌లు, క్షిపణులతోదాడి జరిపింది. ఇరాన్ దాడిని ఖండిస్తూనే అరబ్ దేశాల్లో ముఖ్యమైన జోర్డాన్ సహా పలు దేశాలు ఇర్షన్‌ని మందలించాయి. అంతకుముందు, సిరియా లో ఇజ్రాయెల్ స్థావరంపై జరిపిన దాడిని ఖండించిన జోర్డాన్ తాజాగా ఇరాన్ దాడిని సైతం ఖండించడం గమనార్హం. ఇరాన్ దాడితో ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. భారత్‌లోనూ స్టాక్ మార్కెట్ పడిపోయింది. మన స్టాక్ మార్కెట్‌పై ప్రభావం స్పష్టంగా కనిపించింది. మరో వంక ఇరాన్ ఇజ్రాయెల్ ప్రైవేటు నౌకను పూర్తిగా తన అధీనంలోకి తెచ్చుకుంది. ఈ నౌకలో భారత్‌కి చెందిన 11 మంది నావికులు ఉన్నారు. వారిని విడిపించేందుకు విదేశాంగ మం త్రి జైశంకర్ ఇరాన్ మంత్రితో సంప్రదింపులు జరిపారు. ఆ నౌక ప్రస్తుతం ఇరాన్ లో ఉ ంది. అక్కడికి భారత నావికా బృందాన్నిపంపు తున్నారు. ఇజ్రాయల్‌పై ఇరాన్ నేరుగా దాడి చేయడం ఇదే ప్రథమం. కాగా, ఇజ్రాయెల్ ప్రతిదాడి చేస్తే సహ కరించ బోమని అమెరికా స్పష్టం చేసింది. జోర్డాన్ కూడా ఇజ్రాయెల్‌కు పాలస్తీనాపై దాడులకు స్వస్తి చెప్పాలని హితవొసిగింది. గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇంతవరకూ 33 వేల మంది మర ణించారు. అయితే, ఇరాన్‌కి చెందిన డ్రోన్‌లను కూల్చి వేసినందుకు జోర్డాన్ కారణం చెప్పింది. ఇజ్రాయెల్‌కి సాయప డటానికి కాదనీ, స్వీయ రక్షణకని స్పష్టం చేసింది. అరబ్ లీగ్ దేశాల్లో జోర్డాన్ కూడా ఉంది. పూర్వపు పాలస్తీనా ప్రాంతంపై 1948లో జోర్డాన్ దాడి చేసింది. ఇరాన్‌ను సమర్థిస్తూ వచ్చిన జోర్డాన్ ఇప్పుడు ఈ వైఖరి తీసుకోవడానికి ఇరాన్ డ్రోన్‌ల దాడే కారణం గతంలో కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్, జోర్డాన్‌లు సరిహ ద్దులను తెరిచాయి. ఈఅవకాశాన్ని వినియోగించుకుని ఇజ్రాయెల్ 309 కిలో మీటర్ల సరిహద్దులో మూడు బెటాలియన్ల సైన్యాన్ని మోహ రించింది. ఇరాన్‌ని సమర్థిస్తున్నందుకు తమ దేశంపై కూడా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చన్న ఉద్దేశ్యంతో జోర్డాన్ ముందు జాగ్రత్త హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ జరిపిన దాడిలో డ్రోన్‌లు, క్షిపణుల్లో చాలా వాటిని ఇజ్రాయెల్ కూల్చి వేసింది. ఇరాన్ జరిపిన దాడిని ఐక్యరాజ్య సమితి ఖండించింది. ఇరుపక్షాలు సంయమనాన్ని పాటిం చాలని సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెరస్ పిలుపు ఇచ్చారు. ఇజ్రా యెల్‌పై దాడిని ఇరాన్ సమర్థించుకుంది. ఐక్యరాజ్య సమితి రాజ్యాంగంలోని 51వ అధికరణం కింద ఆత్మరక్షణ కోసం దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దుస్సాహసానికి దిగితే తమ స్పందన మరింత తీవ్రంగా ఉ ంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంపై దాడి చేసిన ఇరాన్‌కి చెందిన ఐఆర్‌జీసీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని సమితిలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి ఎలాడ్ గిర్టన్ భద్రతా మండలికి విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్ కవ్వింపు చర్య వల్లనే తమ దేశం దాడి చేసిందని ఇరాన్ అధినేత ఆయుతుల్లా ఖమైనీ వెల్లడించారు. ఇజ్రాయెల్ చర్యకు అమెరికా ప్రోద్బలం ఉందన్న అను మానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ముదురుతున్న వివాదం వల్ల పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం ఏర్ప డింది. దీనిని నివారించేందుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ వివిధ దేశాల అధినేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కాగా, ఇజ్రాయెల్ తరఫున అమెరికా యుద్ధంలోకి దిగితే తాము ఇరాన్ కి మద్దతుగా సేనలను పంపుతామని రష్యా ప్రకటించింది. రష్యాకు మద్దతుగా ఉ త్తరకొరియా, చైనా కూడా రంగంలోకిదిగే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే, ఇజ్రాయెల్‌కుసైనిక సాయం చేసినా యుద్ధ రంగంలోకి తమ దేశం దిగబోదని బైడెన్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ భారత్ నుంచి నిర్మాణ రంగ కార్మికులను తమ దేశానికి తీసుకుని వెళ్ళింది. యుద్ధమే వస్తే వారి భవిత వ్యంఏమిటన్న అంశంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. మన విదేశాంగ మంత్రి జైశంకర్ ఇరాన్ మంత్రితో జరిపిన చర్చల్లో ఈ అంశం గురించి కూడా చర్చిం చారు. భారతీయుల భద్రతకు తగిన చర్యలు తీసుకుం టామని ఇరాన్ హామీ ఇచ్చినట్టు విదేశాంగ శాఖ అధికా రులు తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ఉద్రిక్తత వల్ల పలు దేశాలపై ఆర్థిక భారం పడుతోంది. ఇరాన్‌పై ఇంధనం కోసం ఆధారపడే దేశాలు ఇప్పుడు చాలా ఇబ్బందులను ఎదుర్కొం టున్నాయి. ఇరాన్‌కి మద్దతు గా హెజ్‌బొల్లా, హౌతీ తిరుగుబాటు దారులు దాడులు జరుపు తున్నాయి. వీటి వల్ల కూడా ఉద్రిక్తతలు పెరుగు తున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ, దౌత్య చర్చలు జరగాలని ఇరు దేశాలకూ భారత్ విజ్ఞప్తి చేసింది.

# చలిచీమల వలె కాంగ్రెస్‌ను చంపండి



ఆదిలాబాద్,చలిచమిలు కలిసి బలమైన సర్పాన్ని ఎలా చంపుతాయో.. అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ అనే విషసర్పాన్ని గులాబీ జెండా కప్పుకున్న చలి చీమలే చావుదెబ్బ కొడుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడారని కేటీఆర్ పేర్కొన్నారు. ముధోల్, నిర్మల్, కాగజ్‌నగర్‌లో పెద్ద నాయకులు పోయారు. అధికారం రాగానే మా వద్దకు వచ్చారు. అధికారం పోగానే మళ్లీ పోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పోరాడితే.. పక్కాగా గెలుస్తాం. ఆదిలాబాద్‌లో త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌పై ప్రజలు మంట మీద ఉన్నారు. మొన్న ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. లంబాడా, ఆదివాసీ సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చుకున్నాం. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకున్నాం. కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అని అంటే దాన్ని ఆచరణలో కేసీఆర్ చేసి చూపించారు. ఇంటింటికి నీళ్లు ఇచ్చారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారు. హరితహారం పేరుతో జంగల్‌ను కాపాడారు. కుమ్రం భీం ఆశయాలను అలా కేసీఆర్ ముందుకు తీసుకుపోయారు. నాటి ప్రభుత్వాలు కుమ్రం భీంను గుర్తించలేదు, పట్టించుకోలేదు. జోడెన్‌ఘాట్‌లో కుమ్రం భీం స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించి, నిజమైన నివాళులర్పిచాం. కొత్తగా ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసి కుమ్రం బీం పేరు పెట్టి ఆయన ఆశయాలను నెరవేర్చాం అని కేటీఆర్ తెలిపారు. ఆనాడు ఇంద్రవెల్లిలో కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అదే ఇంద్రవెల్లికి రేవంత్ రెడ్డి వస్తాడు. సిగ్గు లేకుండా, మాటల్లో నిజాయితీ లేకుండా అమరవీరులకు క్షమాపణ చెప్పకుండా గిరిజనులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. ఇవన్నీ గ్రామాల్లో వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోయాయి. మే 13న కర్రుకాల్చి వాత పెట్టాలని చూస్తున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అధికారం శాశ్వతం కాదు.. పోయింది అధికారం మాత్రమే.. కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదు. గ్రామాల్లో కార్యకర్తలు గట్టిగా ఉన్నారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సొసైటీ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో టెట్ ఫీజు రూ. 400 పెడితే.. ఇంత ఎక్కువ పెడుతారా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే టెట్ ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. కానీ ఇవాళ టెట్ ఫీజు రూ. 1000 చేశారు. ఇంకా ఎంత పచ్చి మోసం చేసిందంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన 5 వేల డీఎస్సీ ఉద్యోగాలకు మరో 5 వేల ఉ ద్యోగాలు కలిపి రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడేమో ఇది దగా డీఎస్సీ.. మెగా డీఎస్సీ కాదు అని రేవంత్ అన్నారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఎందుకు ఇస్తున్నావని ప్రశ్నించారు. ఇవాళ 5 వేలకు మరో 5 వేలు కలిపి పది వేలకు నోటిఫికేషన్ ఇచ్చారు. మరి ఇది దగా డీఎస్సీ కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. గ్రూప్-1 కింద 500కు ఇంకో 60 కలిపి 560 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటలేమో ఆకాశంలో.. చేతలేమో పాతాళంలో. తెలంగాణ ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారు కాంగ్రెసోళ్లు అని కేటీఆర్ మండిపడ్డారు.

# ఎపిలో మరో అధికారి బదిలీ

అమరావతి, సార్వత్రిక ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్‌లో మరో ఉన్నతాధికారిపై ఈసీ బదిలీ వేటు వేసింది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ డి.వాసుదేవరెడ్డిని బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. వాసుదేవరెడ్డిని తక్షణం విధుల నుంచి తొలగించాలని, ఎన్నికల విధులు అప్పగించొద్దని ఉ త్తర్వుల్లో పేర్కొంది. ప్రత్యామ్నాయంగా ముగ్గురు ఐఏఎస్‌ల పేర్లతో జాబితా ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. మంగళవారం రాత్రి 8గంటల్లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఓటర్లకు మద్యం పంపిణీ చేసేందుకు వైకాపా నేతలు ఇప్పటికే పెద్ద ఎత్తున స్టాక్ పెట్టుకుంటున్నారని, వారికి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తున్నాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇటీవల ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ డి.వాసుదేవరెడ్డిని వెంటనే బదిలీ చేయాలని ఆయన ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఎన్నికల సంఘం స్పందించినట్టు సమాచారం.

# క్యాంపెయిన్ డీలా లోక్‌సభ ఎన్నికల్లో కానరాని మైకుల మోత

పెద్దపల్లి :ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పండగ వాతావరణం కనిపిస్తుంది. సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకుల గోలలతో పట్టణాలు, పల్లెలు హెరెత్తుతాయి. నాయకుల మాటలు, హామీలతో ఆ ధూంధాం వేరే ఉంటుంది. పార్టీ జెండాలు పట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ ఓట్ల కోసం అభ్యర్థులు పడే పాట్లు మామూలుగా ఉండవు. ఇవన్నీ ప్రతి ఎన్నికల వేళ కనిపించే చిత్రాలు. గత నవంబర్‌లో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి హంగామే చూశాం. కానీ లోక్?సభ ఎన్నకల్లో మాత్రం ఆ హడావిడి కనిపించడం లేదు. ఒక్కసారిగా సీన్ మారిపోయింది. పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించినా వారి ప్రచారం అసలే కనిపించడం లేదు. పార్టీ అభ్యర్థులు వారి వారి ముఖ్య నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని గెలుపు కోసం చర్చించుకుంటున్నారు. తూతూమంత్రంగా సమ్మేళనాలు నిర్వహించుకుంటూ కాలం గడుపుతున్నారు. ఇప్పటి నుంచి ప్రచారంలోకి దిగితే ఖర్చు తడిసి మోపెడవుతుందని అభ్యర్థులు వణికి పోతున్నారు. ప్రచారాలు కాన రాకపోవడంతో జనం ఒకంత విస్మయానికి గురవుతున్నారు. పెద్దపల్లి లోక్?సభ స్థానానికి మొట్టమొదట బీఆర్ఎస్? అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అధినేత కేసీఆర్ ప్రకటించారు. బీఆర్?ఎస్? నుంచి వలస వచ్చిన గోమాస శ్రీనివాస్ కు బీజేపీ టికెట్ కేటాయించింది. ఎన్నో పేర్లు ప్రచారంలోకి వచ్చినా ఎంతో ఉత్కంఠ అనంతరం కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా కాకా మనవడు గడ్డం వంశీకృష్ణను ప్రకటించింది.

### కాంగ్రెస్ సన్నాహక సమావేశాలు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను ప్రకటించినా అంతర్గతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో కొంత సమయం గడిచిపోయింది. వంశి అభ్యర్థిత్వాన్ని లోక్?సభ పరిధిలోని మెజారిటీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించినా అధిష్టానం టికెట్ కేటాయించడంతో వారు మౌనంగా ఉ ండిపోయారు. లోక్?సభ ఇన్‌చార్జి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చొరవ తీసుకోవడంతో నియోజకవర్గ ?సభ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలు ఒక తాటిపైకి వచ్చారు. హైదరాబాద్‌లోని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు సమావేశమై వంశీకి మద్దతు ప్రకటించారు. వంశీకృష్ణ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ ఏకతాటి పైకి రావడంతో మంచిర్యాల, రామగుండం, మంథని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాలు వంశీకి మద్దతుగా నిర్వహించారు. ఈ సమావేశాల్లో లోక్?సభ ఎన్నికల్లో హస్తం పార్టీ విజయం కోసం కార్యకర్తలు కష్టపడి నెలరోజులపాటు పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం వంశీకృష్ణకు కలిసి వచ్చే అంశం. మంత్రి శ్రీధర్ బాబు లోక్?సభ నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ఉండడం, ఎమ్మెల్యేలందరినీ బుజ్జగించి వంశీకి మద్దతుగా ప్రచారం ప్రారంభించడంతో పెద్దపల్లిలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

### రైతు సమస్యలపై బీఆర్ఎస్

పెద్దపల్లి లోక్‌సభ స్థానానికి బీఆర్?ఎస్? తమ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అందరికంటే ముందుగా ప్రకటించినా ఆయన ఓటర్ల వద్దకు వెళ్లడం ప్రారంభించలేదు. అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రైతు సమస్యలపై పలు దీక్షలు చేపట్టారు. ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు లోక్?సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ముఖ్య నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో కలిసి పని చేయాలని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ 36 గంటల రైతు దీక్ష నిర్వహించారు. పూర్తిగా ముఖ్య నాయకుల వరకే సమావేశాలు పరిమితం కావడంతో కిందిస్థాయి



నాయకులు, శ్రేణులు ఒకింత నిరాశలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో పూర్తి గా డీలాపడిన గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంలో ఇప్పటివరకు కారు పార్టీ నాయకులు చర్యలు చేపట్టలేదనే చెప్పాలి. అంతర్గత సమావేశాలు మాని జనంలోకి వచ్చి ప్రచారం నిర్వహించాలని బారాసా శ్రేణులే చర్చించుకుంటున్నారు. ఈ నెల 19న బీఆర్?ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెద్దపల్లి పర్యటన ఖరారైంది. కేటీఆర్ పర్యటన అనంతరం గులాబీ పార్టీ ప్రచారం జోరు అందుకుంటుందో వేచి చూడాలి.

### బీజేపీ లో సఖ్యత కరువు

కేంద్రంలో అధికారం ఉన్న భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థిగా బీఆర్?ఎస్? నుంచి పార్టీలో చేరిన గోమాస శ్రీనివాస్‌ను ప్రకటించింది. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొన్ని సమావేశాలు, కార్యక్రమాల్లో అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పాల్గొని బీజేపీ గెలుపు కోసం పని చేయాలని శ్రేణులను కోరుతున్నారు. వ్యాపారులను కలుస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. అయితే బీజేపీ ముఖ్య నేతల్లో ఉన్న అంతర్గత విభేదాల కారణంగా ప్రచార హోరు కానరావడం లేదు. భాజపా నిరసన దీక్షలు గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయులు ఒకచోట, దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గీయులు ఒకచోట నిర్వహించడమే అంతర్గత కుమ్ములాటలను బహిర్గతం చేస్తుంది. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాషాయ పార్టీ ముఖ్య నేతలు ఉండడంతో ఆ పార్టీకి నష్టం కలిగించే అవకాశాలు ఉన్నాయి. భాజపా అభ్యర్థి పై అసెంబ్లీ నియోజకవర్గం నేతలు అసంతృప్తి ఉండడంతో ఇతర ప్రాంతాల కంటే పెద్దపల్లిలో భాజపా వెనుకబడిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### బీజేపీ అభ్యర్థిని మారుస్తారని ప్రచారం

పెద్దపల్లి బీజేపీ అభ్యర్థిని మారుస్తారని నియోజకవర్గ పరిధిలో జోరుగా చర్చ నడుస్తుంది. అధిష్టానం ప్రకటించిన బీజేపీ అభ్యర్థి గోమాస వెనుకబడిపోయారని అధిష్టానానికి సమాచారం ఉండడంతో అతన్ని మారుస్తారని బీజేపీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ వెంకటేష్‌కు టికెట్ ఇస్తారని ప్రచారం ఊపందుకుంది.

### శ్రీధర్ బాబు పైనే భారం

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు బాధ్యత రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తన భుజాలపై వేసుకున్నారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా, లోక్?సభ ఇన్‌చార్జిగా, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ గెలుపును ఆయన చాలెంజిగా తీసుకున్నారు. లోక్?సభ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరినీ ఏకతాటిపైకి తేవడంలో మంత్రి సఫలీకృతులయ్యారు. టికెట్ ఆశించిన వారిని సైతం బుజ్జగించారు. వారం రోజులుగా లోక్?సభ పరిధిలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ వంశీకి మద్దతు ఇవ్వాలని శ్రేణులను కోరుతూ కాంగ్రెస్ గెలిస్తేనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరిస్తున్నారు. యువకుడైన వంశీ గెలిస్తే ఈ ప్రాంతంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని హామీ ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మంత్రి వంశీ గెలుపు బాధ్యతలు తీసుకోవడంతో పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ధాన్యం సేకరణలో కూలీలదే కీలక పాత్ర

నిజామాబాద్,జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. జిల్లాలో మొత్తం 450 నుంచి కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంది. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలుకు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

# మౌన వ్యతిరేకత

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎన్ని సీట్లు సాధిస్తుంది? ఇండియా కూటమి ఎన్ని గెల్చుకుంటుంది? అనేది మిలియన్ ప్రశ్నగా మారింది. దేశ రాజధానిలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఎన్డీఏకు, వారికి మధ్య 50 నుంచి 70 సీట్లకు మించి ఉండదని ఇండియా కూటమి వర్గాలు చెబుతున్నాయి. దీనికి అనేక కారణాలు చూపిస్తున్నారు. 1. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు మోదీ వ్యవహార శైలి నచ్చిన అనేక ఇతర వర్గాలవారు మౌనంగా సంఘటితమవుతున్నారు. వారే ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారనున్నారు. 2. 2019తో మోదీ 2024లో హవా అంతగా లేదు. జనంలో ఆయన మీద మోజు తగ్గిపోతోంది. 3. గత లోక్‌సభ ఎన్నికల్లో యూపీ, గుజరాత్, కర్ణాటక, హరియాణా, అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో బీజేపీ అత్యధిక సీట్లు. ఈసారి ఆయా రాష్ట్రాల్లో ఎంతో కొంత నష్టం తప్పదు 4. బీజేపీకి మోదీ ఏకైక నాయకుడిగా మారడంతో రాష్ట్ర, జాతీయస్థాయి అన్ని ఎన్నికల్లోనూ ఆయన మీదే ఆధారపడే పరిస్థితి ఆ పార్టీకి ఉంది. పలు రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి నేతలను పెద్దఎత్తున బీజేపీలో చేర్చుకుంటున్నారు. ఇది పార్టీకి వ్యతిరేకంగా మారే అవకాశం ఉంది. 5. ప్రతిపక్ష పార్టీలపై ఓవైపు ఓవైపు అచివేత చర్యలకు పాల్పడుతూ వారినే అవినీతిపరులుగా చిత్రిస్తూ మోదీ చేస్తున్న ప్రచారం పస కోల్పోతోంది. ఇది వికటించే అవకాశాలున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్డీఏకు, ఇండియా కూటమికి మధ్య 50 నుంచి 70 సీట్ల తేడా మాత్రమే ఉంటే.. ఎన్డీఏ కూటమిలో ఉన్న పార్టీలే కాక బీజేడీ, అకాలీదళ్, అన్నాడీఎంకే వంటి తటస్థంగా ఉన్న పార్టీలు కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయని ఇండియా కూటమి భావిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏలో అజిత్ పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్‌షిండే శివసేన, నితీష్ కుమార్ వ్యతిరేకిని జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్‌జనశక్తి, అప్నాదళ్, ఆర్ఎల్డీ, తెలుగుదేశం, జనసేన ఉన్నాయి. ఎన్నికల అనంతరం ఎన్డీఏ కూటమిలోని పార్టీలను చూసి రాజకీయ సమీకర ణల్లో భాగమయ్యే అవకాశాలు లేకపోలేదని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. మరోవైపు గత ఎన్నికల అవకాశాలతో వివిధ రాష్ట్రాల్లో ఫలితాలు మారే అవకాశం ఉంది. రామమందిర ప్రభావం ఎంత ఉ న్నా ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఈసారి 15 సీట్లన్నా తమకు దక్కని ఇండియా కూటమి ఆశిస్తోంది. ఆ రాష్ట్రంలో బీసీలు, మైనారిటీలు సంఘటితం కావడం, మాయావతి ప్రభావం దాదాపు తగ్గిపోవడానికి కారణాలుగా చెబుతున్నారు. మహారాష్ట్రలో అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే బీజేపీతో చేతులు కలిపినాప్రజలు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేల వైపే సానుకూలంగా ఉన్నారని, ఈసారి తమ కూటమి మొత్తం 48 సీట్లలో సగమైనా సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పుంజుకుంటున్నా మొత్తం 42 సీట్లలో 20 దాటే అవకాశాలు లేవని హామీ ఇచ్చారు. బీహార్‌లో గత ఎన్నికల్లో ఎన్డీఏ 39 సీట్లు సాధించిందని, తరచూ పార్టీలు మారే నితీష్‌కు విశ్వసనీయత తగ్గిపోవడం, వివిధ సామాజిక వర్గాలు, మైనారిటీలు సంఘటితమై ఇండియా కూటమికి దన్నుగా నిలవడం వల్ల ఎన్డీఏ కుమార్ సంఖ్యాబలంఈసారి 25 సీట్లకు మించి అవకాశాలు లేవని చెబుతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో దాదాపు అన్ని సీట్లు గత ఎన్నికల్లో బీజేపీ గెల్చుకుంది. ఈసారి ఆ రాష్ట్రాల్లో 8 నుంచి 10 సీట్లు కోల్పోయినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో గత ఎన్నికల్లో 28 సీట్లలో 25 సీట్లు గెలుచుకున్న ఎన్డీఏ సంఖ్యాబలం ఈసారి 15లోపే పరిమితం అయ్యే అవకాశాలున్నాయి.

### తెలంగాణలో నాలుగు కష్టమే

తెలంగాణలో బీజేపీ గతంలో గెలుచుకున్న నాలుగు సీట్లనే నిలబెట్టుకోవడం కష్టమని, తమిళనాడు, కేరళలో ఆ పార్టీకి సీట్లు వచ్చే అవకాశాలు లేవని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. ఇక ఒడిశాలో గతంలో మాదిరే గరిష్ఠంగా 8 సీట్లకు మించి గెలుచుకోలేదని, అస్సాంలో ఏడు సీట్లు గెలుచుకోలేదని అంటున్నారు. జార?ండ్‌లో 10, ఛత్తీసగఢ్‌లో 8, హర్యానాలో 7, ఉత్తరాఖండ్‌లో మూడు సీట్లు గెలుచుకున్నా బీజేపీకి అధికారం దక్కదని పేర్కొన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ అరెస్టు కారణంగా వచ్చిన సానుభూతితో ఇండియా కూటమి కనీసం 3 సీట్లను గెల్చుకుంటుందని అంచనా వేస్తున్నారు. మొత్తమ్మీద బీజేపీ చెబుతున్న కూటమిగా సొంతంగా 370 సీట్లు, ఎన్డీఏ 400 సీట్లకుపైగా సీట్లను సాధించే పరిస్థితి లేదని చెబుతున్నారు.

# తీరప్రాంతం దోపిడీకి పథకం

నెల్లూరు,ఏపీ తీరప్రాంతంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికళ్లు పడ్డాయని.. గేట్ వే ఆఫ్ జగన్‌గా మార్చి దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారని, రంగంలోకి విజయసాయిరెడ్డి ని దింపి దోపిడీకి ప్రణాళికలు రచిస్తున్నారని తెలుగుదేశం అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక కేఎస్పీఎల్ మీద దాడి చేశారని, షేర్‌లు ఇవ్వాలని తుపాకీలతో బెదిరింపులకు దిగారన్నారు. అయితే జె గ్యాంగ్ కు కేఎస్పీఎల్ యాజమాన్యం లొంగలేదని.. దీంతో రూ. 965.65 కోట్లు ఎగ్గొట్టినట్లు ఆడిట్ రిపోర్ట్ తయారు చేసి.. జైళ్లకు పోతారంటూ హెచ్చరించారు. అరబిందో సంస్థకు షేర్లు అమ్మాలంటూ బెదిరింపులకు దిగారు. దీంతో షేర్లు ఇచ్చాక కట్టాల్సిన రూ. 965.65 కోట్లు కాస్త రూ.9 కోట్లుగా మారిందన్నారు. రూ. 200 కోట్ల లాభాల్లో ఉన్న కంపెనీ షేర్లు జగన్ బినామీలు కొట్టేసారని.. తెలుగుదేశం అధికారంలోకి రాగానే వడ్డీతో సహా వసూలు చేస్తామని ఆనం వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు.

# దళిత యువకుల శిరోముండనం కేసు

కోనసీమ,ఆంధ్రప్రదేశ్ సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదలైంది. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులకు విశాఖపట్నం ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అలాగే మరో సెక్షన్ కింద ఆరు నెలల జైలు శిక్ష విధించింది. జైలు శిక్షతో పాటు లక్షా 50 వేల జరిమానాను అట్రాసిటీ కోర్టు విధించింది. ఈ కేసులో మొత్తం 10 మందిని కోర్టు దోషులుగా గుర్తించింది. ఈ పది మందిలో ఒకరు మృతి చెందారు. తీర్పు సమయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కోర్టులోనే ఉన్నారు. 1996 డిసెంబర్‌లో రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో ఐదుగురు దళిత యువకులను చిత్రహింసలకు గురి చేసి ఇద్దరికి శిరోముండనం చేశారు. ఈ ఘటనపై అప్పట్లో కేసులు నమోదు అయ్యాయి. శిరోముండనం ఘటనలో పది మందిని నిందితులుగా పోలీసులు గుర్తించారు. ప్రధాన ముద్దాయిగా అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఉన్నారు. ప్రస్తుతం మండపేట నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట త్రిమూర్తులు బరిలో ఉన్నారు. ఈ కేసులో అప్పట్లో తోట త్రిమూర్తులు జైలుకు కూడా వెళ్లారు. ఈ కేసు 2019 నాటి వరకు మొత్తం 146 సార్లు వాయిదా పడింది. దాదాపు 28 సంవత్సరాలుగా న్యాయం కోసం నిరీక్షిస్తున్న బాధితులు, దళితసంఘాలకు విశాఖ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో ఫలితం లభించిన్లైంది. కోర్టు తీర్పుతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సేఫ్ గేమ్...

హైదరాబాద్,దక్షిణాదిన కర్ణాటక మినహా ఇతర రాష్ట్రాలలో పెద్దగా ప్రభావం చూపలేని భారతీయ జనతా పార్టీ ఈ లోక్ సభ ఎన్నికలలో ప్రధానంగా తెలంగాణ మీద దృష్టిపెట్టింది. 2019 ఎన్నికల తర్వాత గత ఐదేళ్లుగా తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పలు ఉప ఎన్నికలతో పాటు, ఇటీవల శాసనసభ ఎన్నికల వరకు మోడీ, అమిత్ షాతో పాటు అనేక మంది కేంద్ర మంత్రులను శాసనసభ స్థానాలకు ఇంఛార్జులుగా నియమించి ప్రచారానికి రావడం బీజేపీ ఫోకస్ ను స్పష్టం చేస్తుంది. జీహెచ్‌సీ ఎన్నికలకు కూడా ప్రధాని మోడీ, హొంమంత్రి అమిత్ షాలు ప్రచారానికి రావడం ప్రస్తావన.రామమందిరం ఉత్తరాదిన మెజారిటీ స్థానాలు కట్టబెడుతుందని బీజేపీ అధిష్టానం బయటకు చెబుతున్నా అంతర్గతంగా వారికి అపనమ్మకం ఉండటం మూలంగా దక్షిణాదిన లోక్ సభ స్థానాలు గెలుచుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం లేదు, జేడీఎస్ పొత్తు మూలంగా అక్కడ బీజేపీ ఖచ్చితంగా లాభపడుతుందని. ఇక తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళి సైని రాజీనామా చేయించి చెన్నై నుండి బరిలోకి దింపడం బీజేపీ పట్టుదలకు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇక తెలంగాణలో ఓట్ల శాతం పెరుగుతున్న ఎన్ని సీట్లు వస్తాయి అన్నది ఆఖరు వరకు ప్రశ్నార్థకమే. ఫలానా స్థానం ఖచ్చితంగా గెలిచి తీరుతామని చెప్పే పరిస్థితి బీజేపీకి లేదు.కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు మీద ఇంత దృష్టి పెట్టిన బీజేపీ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న తీరు ఆశ్చర్యకరంగా ఉంది. అక్కడ టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి ఇక్కడ 10 అసెంబ్లీ, 6 లోక్ సభ స్థానాలు కేటాయించారు. పొత్తు కుదిరిన తర్వాత ప్రధాని నరేంద్రమోడి లాంఛనప్రాయంగా చిలుకలూరిపేట సభకు వచ్చారు. ఆ తర్వాత నెల రోజులు గడుస్తున్నా అటు వైపు బీజేపీ అధిష్టానం గానీ, ఏపీలో ఉన్న సీనియర్ బీజేపీ నేతలు గానీ కన్నెత్తి చూడడం లేదు.ఇక ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులలో బీజేపీయేతరులు, టీడీపీ నుంచి వచ్చి బీజేపీ తరపున పోటీ చేస్తున్న వారు ఉన్నారు. 2014 ఎన్నికలలో పవన్ మద్దతు, బీజేపీ పొత్తు మూలంగా చంద్రబాబు నాయుడు అధికారాన్ని దక్కించుకున్నాడు. 2019లో ఒంటరిగా బరిలోకి దిగడంతో అధికారం కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బీజేపీ వెంటపడి మరీ టీడీపీ పొత్తు పెట్టుకుంది. ఇక 2019 ఎన్నికల తర్వాత గత ఐదేళ్లుగా జగన్ మోడీ ప్రభుత్వానికి అనేక అంశాలలో మద్దతుగా నిలుస్తున్నాడు. అందుకే ఆంధ్రాలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నుంచి ఎవరు గెలిచినా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు గెలిచినా బీజేపీకే మద్దతు ఇస్తారు. అందుకే ఆంధ్రా రాజకీయాలలో తలదూర్చ బీజేపీ అధిష్టానం సేఫ్ గేమ్ ఆడుతుందని రాజకీయ విశ్లేషకులు.

# గ్లాసు గుర్తుపై వీడిని సందిగ్ధ

అమరావతి, జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఊరట కల్పించింది. పార్టీ సింబల్ పై దాఖలైన పిటిషన్ ను తోసిపుచ్చింది. దీంతో గాజు గ్లాసు గుర్తు జనసేనకే చెందనుంది. ఈమేరకు మంగళవారం ఏపీ హైకోర్టు తీర్పు వెల్లడించింది. గాజు గ్లాసు కోసం తాము దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా దానిని జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెలువరించనున్నట్లు వెల్లడించింది. ఏపీ హైకోర్టు తీర్పుతో గ్లాసు గుర్తు తమకే దక్కడంపై జనసైనికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


# దేశ సమస్యలపై స్పష్టమైన హామీ ఏదీ ?

న్యూఢిల్లీ,దేశంలో మళ్లీ తమదే అధికారం అని బిజెపి ఘంటాపథంగా చెబుతోంది. ఎన్‌డిఎ 400 సీట్లు సాధిస్తుందన్న ధీమాలో ఉంది. కాంగ్రెస్ తమకు పోటీ కాదని, ఇండియా కూటమికి ప్రజల అండలేదని ప్రచారం చేసు కుంటోంది. ఈ క్రమంలో బిజెపి పదేళ్ల పాలనను గీటురాయిగా తీసుకుంటే..అనేక విషయాలు చర్చించాల్సి ఉంటుంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తు న్నారు. నోట్ల రద్దు కారణంగా సామాన్యులు పడ్డ ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. నిరుద్యోగం చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి చిహ్నమా అన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్‌కు ఇదంతా నిదర్శనంగా చూడాలి. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. ఈ క్రమంలో బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఈ అంశాలేవీ చర్చించలేదు. సరికదా స్పృశించలేదు. దేశంలో రైతులు కీలకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. దీంతో ఈ వర్గాన్ని ఆకట్టుకునేందుకు రెండు పార్టీలు ప్రయత్నించాయి. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో పాటు.. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను బలోపేతం చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరపెంచుతామని తెలిపింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. వ్యవసాయ ఫైనాన్స్‌పై శాశ్వత కమిషన్ ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. కానీ రెండు పార్టీలు ఈ రంగంపై పెద్దగా విశ్లేషణ చేయడం లేదు. మహిళా సాధికారత సాధించే దిశగా గ్రామీణ మహిళలను లక్షాధికారులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అలాగే మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని బీజేపీ మేనిఫెస్టోలో తెలిపింది.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు షరతులు లేకుండా ఏడాదికి లక్ష రూపాయిలు నేరుగా ఖాతాల్లో జమచేస్తామని తెలిపింది. 2025 నుంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు. ప్రతి జిల్లాలో కనీసం ఒక సావిత్రీబాయి పూలే హాస్టల్‌తో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని తెలిపింది. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 25 లక్షల వరకు నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తామిన కాంగ్రెస్ తెలిపింది. . ఇలాగే వెళితే దేశంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వాళ్లు బతకడం కష్టం కాగలదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారేలా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 19న తొలివిడత పోలింగ్ జరగనుంది. ఏడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను సిద్ధం చేశాయి. ముందు ప్రజలను ఆకర్షించేందుకు మేనిఫెస్టోలతో అన్ని పార్టీలు సిద్దం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు



తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. తమను గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ 'న్యాయ్ పత్ర్ ' పేరుతో బీజేపీ 'సంకల్ప్ పత్ర్' పేరుతో ఎన్నికల ప్రణాళికను విడుదల చేశాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్, బీజేపీ తమ తమ మేనిఫెస్టోలను విడుదల చేశాయి. మోదీ గ్యారెంటీ క్యాప్షన్‌తో బీజేపీ సంకల్ప్ పత్ర్ విడుదల చేయగా.. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ న్యాయ పత్ర్‌ను రూపొందించింది. ఓ రకంగా చెప్పాలంటే రెండు పార్టీలు యువతను ఆకర్షించే ప్రయత్నం చేశాయి. ఎందుకంటే యువ ఓటర్ల సంఖ్య దేశంలో గణనీయంగా పెరిగింది. బీజేపీ తన మేనిఫెస్టోలో పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేశామని, స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపింది. కానీ పదేళ్ల పాలనా కాలంలో ఉద్యోగాల కల్పన అన్నది లేకుండా పోయింది. ప్రచారాడంబరం తప్ప ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడుతోంది. ఉన్నత చదువులు చదివినా కొలువులు కానరావడం లేదు. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి మరోమారు యువతను మోసం చేసే ప్రయత్నం చేసింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాల పరిమితిని పెంచుతామని కూడా పేర్కొంది. కానీ ప్రభుత్వ ఉద్యోగాల కల్పనపై స్పష్టమైన హామీని ప్రకటించలేదు. అయితే ఇందుకు భిన్నంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి యువ న్యాయ్ కార్యక్రమం అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తెలిపింది. డిప్లొమా, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 25 ఏళ్లలోపు యువకుల కోసం రైట్ టు అప్రెంటీస్‌షిప్ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామిన తెలిపింది. అధికారంలో ఉన్న బిజెపి మాత్రం ప్రభుత్వ ఖాళీల భర్తీకి ముందుకు రాలేదు. ఇకపోతే సీనియర్ సిటిజన్ల కోసం రెండు పార్టీలు తమ మేనిఫెస్టోలో వివిధ హామీలు ఇచ్చాయి. 70 ఏళ్లు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. తీర్థయాత్రలు చేపట్టే సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. సీనియర్ సిటిజన్లు, వితంతువులు, దివ్యాంగులకు జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కింద పెన్షన్‌ను వెయ్యి రూపాయిలకు పెంచుతామని చెప్పింది. సీనియర్ సిటిజన్లకు ప్రజా రవాణాలో ప్రయాణ రాయితీలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది. రెండు పార్టీలు అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా తమ మేనిఫెస్టోలో పథకాలను పొందుపర్చాయి. కానీ సమస్యలను పరిష్కరించే చిత్తశుద్ధి ఈ రెండు పార్టీలకు లేదని గతంలో వీరి పాలనా కాలం తీరు చూస్తే అర్థం చేసుకోవచ్చు.

# ఒక ఓటరు.. రెండు చోట్ల ఓటింగ్?




ఉమ్మడి ఆదిలాబాద్ :తెలంగాణ –మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల వివాదం తెగని పంచాయితీలా మారింది. రెండు రాష్ట్రాల మధ్య ఇంకా చిచ్చు రేపుతూనే ఉంది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కెరామెరి మండలంలోని 14 గ్రామాల ప్రజలు ఇప్పటికీ రెండు రాష్ట్రాలకు ఓట్లు వేసే ఆనవాయితీ కొనసాగిస్తూనే ఉన్నారు. ఈనెల 19న మహారాష్ట్రలోని చంద్రపూర్ లోక్‌సభ స్థానానికి జరిగే ఎన్నికల్లో తొలి ఓటు వేసి, ఆ తర్వాత మే 13న జరిగే ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల్లోనూ మరోసారి ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

రాష్ట్ర విభజన సమయంలోనే..

రాష్ట్రాల విభజన సమయంలో తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా సరిహద్దుల్లో జీవనం సాగిస్తున్న ఈ గ్రామాల ప్రజలు సరిహద్దుల్లో వివాదాస్పదంగా రెండు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించడం విశేషం. సర్పంచు నుంచి రాష్ట్రపతి ఎన్నికల వరకు ప్రజాస్వామ్యంలో ఒక ఓటు మాత్రమే వినియోగించుకుంటాం. ఇక్కడ మాత్రం రెండు రాష్ట్రాలకు తమ ఓటు హక్కును కలిగి ఉండడం విశేషం. ఒక కుటుంబానికి ఇటు తెలంగాణ, అటు మహారాష్ట్ర రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు, రెండు రాష్ట్రాలకు సంబంధించి ఆధార్ కార్డులు కలిగి ఉన్నారు. ఒక ఊరిలో తెలంగాణ పాఠశాల, మహారాష్ట్ర పాఠశాల, ఇరు రాష్ట్రాలకు సంబంధించి అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాలు ఈ గ్రామాల్లో వింతగా కనిపిస్తాయి. రెండు రాష్ట్రాల పథకాలను ప్రయోజనాలను పొందడంలో వీరికి వీరే సాటి. మహారాష్ట్ర అధికారులు వెళితే.. తాము మహారాష్ట్ర వాసులమని, తెలంగాణ అధికారులు వస్తే తాము తెలంగాణ ప్రజలమేనని చెబుతుంటారు.

నాలుగు గ్రామపంచాయతీలు.. 14 ఆవాస గ్రామాలు..

ప్రస్తుత ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా కెరమరి మండలంలో పరండోలి, ముఖదంపూర్, బోలా పటార్, అంతపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 14 ఆవాస సరిహద్దు గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో 3,357 మంది ఇటు తెలంగాణలో, అటు మహారాష్ట్రలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పరండోలి, తాండ, లెండిజాల, చింతగూడ, ముఖద్దం గూడ, మహారాజ్ గూడా, బోలా పటార్, గౌరీ, లేడి గూడా, అంతాపూర్, ఇస్లాపూర్, నారాయణగూడ, ఇంద్రానగర్, పద్మావతి గ్రామాలు రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో నలుగుతున్నాయి.

ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల పరిశీలన

కిరమరి మండలం 14 వివాదాస్పద గ్రామాల్లో లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లను ఆసిఫాబాద్ ఆర్డిఓ లోకేశ్వర్, కెరమెరి తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు పరిశీలించారు. నాలుగు పోలింగ్ కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే అక్కడ బీఎల్ఓలను, పర్సన్ ఇన్చార్జిలను నియమించినట్లు తహసీల్దార్ తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ లో జరిగిన సరిహద్దు జిల్లాల అధికారుల సమావేశంలో తెలంగాణ మహారాష్ట్ర అధికారులు సమన్వయంతో సామరస్యంగా ఎవరికివారు ఓటింగ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున వీరిని ఇప్పటికీ తెలంగాణ ప్రాంత వాసులుగానే గుర్తించి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# స్వయం సహాయ బృందాల కార్యక్రమాలపై ఆంక్షలు

అమరావతి, జగన్ సర్కారుకు ఎన్నికల కమిషన్ మరో షాక్ ఇచ్చింది. స్వయం సహాయక బృందాలను ప్రభావితం చేసే కార్యక్రమాలు నిర్వహించకూడదని సంబంధిత అధికారులకు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. సిద్ధం సభలకు స్వయం సహాయక గ్రూపు సభ్యుల ద్వారా జనసమీకరణ చేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల కోడ్ రాకముందు వరకూ జగన్ సభలకు జనసమీకరణను అధికారుల వత్తిడితో డ్వాక్రాసంఘాలు, వలంటీర్లు తీసుకొచ్చాయి. దీంతో పీఆర్/ఆర్డీ, ఎమ్ఏ/యూడీ శాఖల అధికారులను సీఈఓ మీనా ఆదేశించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని సూచించారు. ఇక మీదట అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వయం సహాయక బృందాల సభ్యులను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించకూడదని ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ / గ్రామీణాభివృద్ధి, రాష్ట్ర పురపాలక / పట్టణాభివృద్ధి శాఖల ఆధ్వ ర్యంలో పనిచేసే అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నంత వరకూ స్వయం సహాయక బృందాల సభ్యులను వ్యక్తిగతంగా, సమష్టిగా, రాజకీయ కోణంలో ప్రభావితం చేయొద్దని మందలించారు. సమీకరణ, అవగాహన, సర్వే , ఇతర కార్యకలాపాలు

# వ్యవసాయరంగంపై ఆసక్తిని పెంచుకోవాలి

కరీంనగర్,శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణాలను అన్వేషించాలని సూచించారు.

# వీరులెవరో..?

న్యూఢిల్లీ,ఐదు దశల సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న మహారాష్ట్రలో రెండో అత్యధిక లోక్ సభ స్థానాలు కలిగిన రాష్ట్రం. పెద్దపెద్ద భవంతులతో ఉన్న ముంబాయి నగరం ఒకపక్క, ఆదివాసీ ప్రాంతమైన నాసిక్ మరోపక్క ఉన్న మరాఠా సీమ వైవిధ్యభరితంగా ఉంటుంది. ఇలాంటి రాష్ట్రంలో బిజెపి ఇతర పార్టీల నేతలను కేసులతో భయపెట్టి, ఆయా పార్టీలను చీల్చి రాజకీయ పబ్బం గడుపుతోంది. శివసేన, ఎన్‌సిపిలో చీలకలతో లోక్‌సభ ఎన్నికల్లో లాభపడాలని బిజెపి చూస్తోంది. చీలికల వల్ల నెకొన్న సానుభూతి, బిజెపిపై ప్రజా వ్యతిరేకత ఎజెండాతో కాంగ్రెస్, ఎన్‌సిపి, శివసేన కూటమి పని చేస్తోంది.

ఐదేళ్ల మూడు సంకీర్ణాలు ప్రభుత్వాలు

2019 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తరువాత బిజెపితో శివసేన తెగతెంపులు చేసుకుంది. ఇది మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించడానికి దారితీసింది. శివసేన ప్రత్యర్థులైన ఎన్‌సిపి, కాంగ్రెస్‌లతో చర్చలు జరుపుతుండగా, మాజీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు ఎన్‌సిపి నేత అజిత్ పవార్ 30 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని బిజెపి-ఎన్‌సిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మద్దతు లేకపోయేసరికి మూడు రోజుల్లో సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో ఎన్‌సిపి, కాంగ్రెస్ మద్దతుతో శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. 2019 నుంచి రాష్ట్రంలో మూడుసార్లు అధికారం చేతులు మారింది. శివసేన నేత ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేసి, శివసేనను రెండుగా చీల్చి, మహా అఘాడి ప్రభుత్వాన్ని మైనారిటీకి తగ్గించారు. ఏక్‌నాథ్ షిండేను ముఖ్యమంత్రిగా కొనసాగించేందుకు బిజెపి మద్దతిచ్చింది. 2023లో అజిత్ పవార్ బిజెపి-సినసేన (షిండే) ప్రభుత్వంలో చేరడానికి మామ శరద్ పవార్‌తో సంబంధాలు తెంచుకుని, ఎన్‌సిపిని రెండుగా చీల్చారు. శివసేన, ఎన్‌సిపి చీలిక గ్రూపులను ఎన్నికల సంఘం (ఐసి) గుర్తించింది, ఎన్‌సిపి వ్యవస్థాపకుడు శరద్ పవార్ వర్గం తనను తాను ఎన్‌సిపి అని పిలుచుకుంది. శరద్ పవార్ ఎన్నికలలో 'మ్యాన్ ఊదుతున్న తుర్హా (ట్రంపెట్)' గుర్తును కలిగి ఉంది. అజిత్ పవార్ నిరోధకని దాని ప్రత్యర్థి వర్గం, 'గడియారం' గుర్తును దక్కించుకుంది. ప్రచారంలో శరద్ పవార్ ఫోటో లేదా పేరును ఉపయోగించకూడదని సుప్రీంకోర్టు హెచ్చరించింది. శివసేనలోని ఏక్‌నాథ్ షిండే గ్రూపు విల్లు, బాణం గుర్తును, 'శివసేన' పేరును దక్కించుకుంది. ఉద్ధవ్ ఠాక్రే తన వర్గాన్ని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) అని పిలుస్తూ 'మశాల్' (అగ్ని మంట)ను పార్టీ ఎన్నికల గుర్తుగా ఎంపిక చేశారు.

పార్టీలు...సీట్లు

మహాయుతి కూటమిలో బిజెపి, శివసేన (షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(అజిత్ పవార్) పార్టీలు ఉన్నాయి. మహా వికాస్ అఘాడి కూటమిలో కాంగ్రెస్, శివసేన (ఠాక్రే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) ఉన్నాయి. ఈ రెండు ప్రధాన కూటముల మధ్య గట్టి పోటీ ఉంటుంది. సంకీర్ణ సంస్థల మధ్య అంతర్గత విభేదాలు, సర్బాట్లు బిజెపి కూటమికి తలనొప్పిగా ఉన్నాయి. మహాయుతి కూటమికి 37 మంది లోక్‌సభ ఎంపీలు ఉండగా, మహా వికాస్ అఘాడీకి ఎనిమిది మంది ఎంపీలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా ఫోరంలో భాగంగా శివసేన (ఉద్ధవ్) 21, కాంగ్రెస్ 17, ఎన్‌సిపి 10 స్థానాల్లో పోటీకి అవగాహన కుదిరింది. ఎన్‌డిఎ కూటమిలో బిజెపి 31, శివసేనకు 13, అజిత్ పవార్ 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు. బిజెపి పాత మిత్రపక్షం %-% రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఎన్‌డిఎ కూటమి కింద ఎటువంటి సీట్లు కేటాయించలేదు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎన్ఎన్ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే ఎన్‌డిఎకి మద్దతు ఇచ్చారు.

బారామతిలో ఒకే కుటుంబం మధ్య పోటీ

మహారాష్ట్రలో ఎన్‌సీపీ కంచుకోటగా ఉన్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంపై అందరి దృష్టి పడింది. ఇక్కడ నుంచి ఇండియా ఫోరం కోసం శరద్ పవార్ కుమార్తె, సిట్టింగ్ ఎంపి సుప్రియా సూలే పోటీ చేస్తున్నారు. బిజెపిలో భాగంగా అజిత్ కూటమి పవార్ (ఎన్‌సిపి) భార్య సునేత్రను బరిలోకి దిగారు. దీనితో బారామతిపై సర్వత్రా చర్చ.

'హింగోలి'లో సిపిఎం పోటీ

మహారాష్ట్రలోని హింగోలి లోక్‌సభ స్థానంలో సిపిఎం పోటీ చేస్తోంది. సిపిఎం తరపున విజరు రామ్‌జీ గభానే పోటీ చేస్తున్నారు. ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు. నాందేడ్ జిల్లాకు చెందిన సిఐటియు నాయకుడు. ప్రజా వ్యతిరేక, పాలన' అనుకూల, మతతత్వ, నిరంకుశ బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై సిపిఎం ప్రచారం ఎక్కుపెట్టింది. బిజెపిని చిత్తుగా ఓడించాలని, సిపిఎం విజయానికి పిలుపునిచ్చింది. కనీసం ఒక లోక్‌సభ స్థానంలో పోటీ చేయాలంటే దేశంలోని సిపిఎం కమిటీ ఆదేశానుసారం, మహారాష్ట్రలోని పార్టీ హింగోలి లోక్‌సభ స్థానంలో పోటీ చేస్తోందని పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే తెలిపారు. రాష్ట్రంలోని మిగిలిన 47 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, దాని మిత్రపక్షాల ఓటమికి, మహా వికాస్ అఘాది అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం కృషి చేస్తుందని అన్నారు.

రైతు సమస్యలే ఎజెండా

మహారాష్ట్రలో రైతుల ప్రధాన సమస్యలే. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మొదటి స్థానంలో మహారాష్ట్ర ఉంది. మరత్వాడా ప్రాంతంలోని నాందేడ్, హింగోలి, విదర్భ, నాసిక్ జిల్లాల్లో పంటలకు గిట్టుబాటు ధర, విద్యుత్‌తో పాటు అనేక సమస్యలపై పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించారు. 'మహా' రైతుల ఉద్యమం దేశాన్నే ఆకర్షించింది. ఆదివాసీ హక్కులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల ప్రధాన సమస్యలు ఎన్నికల్లో చర్చకు రాబోతున్నాయి. మహారాష్ట్రలో ఐదు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.

## హనుమత్ జయంతిపై సందేహాలు

కొండగట్టు,హనుమజ్జయంతి చైత్రంలోనా, వైశాఖంలోనా.. ఎప్పుడు చేసుకోవాలనే అనుమానం చాలామందిలో కలుగుతుంది. అలాంటి వారు ఈ కథనం చదివితే సందేహాన్ని నివృత్తి చేసుకోవచ్చు. పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించాడట. కనుక అదే రోజున హనుమజ్జయంతి చేసుకోవాలి. అయితే కొన్ని ఐతిహ్యాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది.ఈ కారణంగా ఈరోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది.

# కాంగ్రెస్‌లో హిందుత్వ ఎజెండా



న్యూఢిల్లీ, త్వరలో జరిగే కొన్ని రాష్ట్రాల ఎన్నికలతో పాటు, 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని హిందుత్వ అనుకూలవాదిగా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్లాన్ వేస్తోంది. మోడీని ఢీకొనాలంటే అధికశాంత ఉన్న హిందువుల ఓట్లు ఆకట్టుకోవాలి. అందుకే ఇటీవల హిందూ అనుకూల విషయాల్లో కొంత సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. రాహుల్ హిందుత్వవాది అనిపించుకోవాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు కాంగ్రెస్ నేతల ద్వారా వెల్లడవుతోంది. ఆలయాలకు వెళ్లడం, పూజలు చేయడం పెద్దపెద్ద బొట్లు పెట్టుకోవడం వంటివన్నీ అన్నా చెల్లెళ్లు చేస్తున్నారు. ఇటీవల ఫలితాలను బేరీజు వేసుకున్నాక కొంత హిందుత్వ విషయంలో రాహుల్ కూడా ఆలోచన చేస్తున్నట్లుగా క్షేత్రస్థాయికి సమాచారం చేరవేస్తున్నారు. బిజెపిని ఢీకొని అధికారంలోకి రావాలంటే జాతరల్లో ఓట్లను పట్టాలని చూస్తున్నారు. హిందుత్వ ఓట్లు నిజంగానే గంపగుత్తగా బిజెపికి పడివుంటే ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది కాదు. కానీ ముస్లిం సంతుష్టీకరణపై మాత్రం హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ హయాంలో అనేక సందర్భాల్లో ముస్లింల కోసం గీతదాటింది. ఎన్నికల సంవత్సరం ప్రారంభం కావడంతో నేపథ్యంలో బిజెపిని మించి హిందుత్వాన్ని ప్రదర్శించాలని కాంగ్రెస్‌లోని ఓ వర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే రాహుల్‌ను మోడీని మించిన హిందుత్వవాదిగా తయారు చేయాలని చూస్తున్నారు. ఇదిసానుకూల ఫలితం ఇస్తుందా లేదా అన్నది చూడాలి. నిజానికి దేశానికి ఇప్పుడు ఏం కావాలి... మనం ఏం తప్పులు చేశాం... ఏం చేయలేకపోయాం... గతంలో పదేళ్లు ప్రజలు అధికారం కట్టబెడితే ఎందుకు దేశాన్ని సక్రమంగా పాలించలేక పోయాం అన్న ఆత్మపరిశీలనతో ముందుకు వెళితే తప్ప కాంగ్రెస్ మనుగడ సాధించడం కష్టం. కేవలం గుళ్లూగోపురాలు తిరిగితే ప్రజలు ఓట్లు వేస్తారనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే దివంగత పివి నరసింహారావు హయాంలో అయోధ్యలో వివాదాస్పద మసీదు కూల్చివేత తరవాత కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది. హిందువులు ఈ విషయంలో పివిని ఆదర్శంగా తీసుకుని, హిందువులకు అతనే ప్రతినిధి అని అనుకుని ఉంటే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించే వారు. కానీ అలా జరగలేదు. దేశంలో బీజేపీ క్రమక్రమంగా ఎదుగుతున్న వైనాన్ని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గమనించినందువల్లనే బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఉదాసీనతతో వ్యవహరించారని, ఆయన వల్లే మైనారిటీలు దూరం అయ్యారని కాంగ్రెస్‌లో ఒక వర్గం ఆనాడు భావించింది. అందుకే తరవాత పివిని దూరం పెడుతూ వచ్చారు. అర్జున్ సింగ్ వంటి నేతలు పి.వి. నరసింహారావు అనుసరించిన హిందూత్వ విధానాలపై లేఖాస్త్రాలు సంధించి ఇరుకున పెడుతూ ఉండేవారు. మాధవరావు సింధియా, చిదంబరం తదితర నేతలు పివిని తక్కువ చేసి చూశారు. పి.వి. హయాంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్న గాడ్గిల్ కాంగ్రెస్ రోజురోజుకూ క్షీణించిపోవడానికి కారణం ముస్లింలను బుజ్జగించే ప్రయత్నాలు చేయడమేనని చెప్పేవారు. సోనియా హాయంలో రెండు పర్యాయాలు అధికారం అనుభవించాక ఇంతగా దిగజారి పోవడం ఇదే ప్రథమం. అందుకే కొందరు రాహుల్‌ను హిందూ ప్రతినిధిగా ప్రజలు గుర్తించేలా చేయాలని తపాత్రయపడు తున్నట్లుగా ఉంది. సోనియా స్వతహాగా క్రిష్టియన్ కావడం, విదేశీ వనిత కావడం వల్ల ఇంతకాలం ఆమె హిందుత్వను అంగీకరించి ఉండకపోయి ఉంటారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది.. ఏం చేయలేక పోయాం అన్న సిద్ధాంతాన్ని పక్కన పెట్టి ముందుకు వెళ్లడం అన్నది సైద్ధాంతిక దిగజారుడు తనంగానే చూడాలి. 2014లో నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ ప్రభంజనం వీచిన తర్వాత నుంచీ కాంగ్రెస్‌లో ఈ మేరకు అంతర్మథనం ప్రారంభమైనట్లు సంకేతాలు కనపడుతున్నాయి. అప్పటివరకూ మైనారిటీల మద్దతు పొందేందుకు ఎటువంటి చర్యకైనా పూనుకునే దిగ్విజయ్ సింగ్ వంటి కాంగ్రెస్ నేతల వల్ల తమకు నష్టమే కాని లాభం లేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావించే స్థితికి చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల మేనిఫెస్టో కూడా ఆకర్శణీయంగా తయారు చేశారు.

# మునుపెన్నడూ ఉపయోగించని ఆయుధాలు ఉపయోగిస్తాం!



టెల్ అవీవ్: ఇరాన్ దాడికి జవాబివ్వడానికి ప్రధాని బెంజామిన్ నెతన్యాహు అనుమతి కోసం వేచి ఉన్నారు, ఇజ్రాయెల్ మిలిటరీ చీఫ్ హెర్జ్ హాలేవి సోమవారం చెప్పారు. కాగా దీనికి ఇరాన్ బదులిస్తూ ఇజ్రాయెల్ దాడికి సెకండ్లలో బదులిస్తామని, పైగా ఇదివరకెన్నడూ ఉపయోగించని ఆయుధాలను ఉపయోగిస్తామని హెచ్చరించింది. యూదుల చర్యలకు తగురీతిలో బదులిస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. ఇదిలావుండగా ఇరాన్ నేరుగా దాడి చేశాక ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు 24 గంటల్లోనే వార్ క్యాబినెట్ ను రెండోసారి సమావేశపరిచారని 'రాయిటర్స్' వార్తా సంస్థ గుర్తించింది. గాజా యుద్ధం పెచ్చరిల్లుతుండడంతో అమెరికా, ఇజ్రాయెల్ కు తోడ్పడింది. అయితే ఇజ్రాయెల్ ప్రతి దాడులకు పూనుకుంటే మాత్రం తాము దూరంగా ఉంటామని కూడా స్పష్టం చేసింది. అంటే ఇరాన్ ను నివారించేంత మేరకే అమెరికా, ఇజ్రాయెల్ కు సహకరించింది. ఇదిలావుండగా ఇరాన్ 300 కు పైగా డ్రోన్లను, మిస్సైల్స్ ను ప్రయోగించిందని ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. కాగా ఆ డ్రోన్లు, క్షిపణులు లక్ష్యాలని ఛేదించేలోగా అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇతర దేశాల సహకారంతో అడ్డుకున్నామని ఇజ్రాయెల్ ప్రకటించారు. డమాస్కస్లో ఇరాన్ రాయబార కార్యాలయంపై వైమానిక దాడులు చేసి తమ హైర్యాంకింగ్ జనరల్స్ సహా 12 మందిని పొట్టన పెట్టుకున్నందుకు ఇరాన్, ఇజ్రాయెల్ పై దాడులకు దిగింది. తమ రాయబార కార్యాలయంపై దాడి చేయడమంటే తమ భూభాగంపై దాడి చేయడం వంటిదేనని ఇరాన్ గుర్తించింది. గాజా ప్రాంతంలో హమాస్ తీవ్రవాదులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ గత ఆరు నెలలుగా పోరాడుతోంది. ఇరాన్ మద్దతుతో హమాస్, ఇస్లామిక్ జిహాద్ అక్టోబర్ 7న సీమాంతర దాడులకు విచారణ జరిగింది. అప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ దాడులకు దిగింది. దాని వల్ల పెద్ద ఎత్తున నష్టం, 33 వేలకు పైగా హతులవ్వడం జరిగింది.

# మోడీ హయాంలో నిరుద్యోగ భారతం.!



న్యూఢిల్లీ,గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుము కోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవంల ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపు తున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారను కోవడం అవివేకం. నల్లధనాన్ని తవ్వితీయడమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయిందని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంది.

# పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్..



తిరుపతి,పీలేరు ఎమ్మెల్యే ఒక రబ్బర్ స్టాంప్.. ఇక్కడ పెద్దిరెడ్డిదే రాజ్యం. పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిల కన్ను సన్నులో ఎమ్మెల్యే పని చేస్తాడు.. పెద్దిరెడ్డి ఏం చెప్తే..దాని ఎమ్మెల్యే అమలు చేస్తాడు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేకు ఎలాంటి స్వతంత్రత లేదన్నారు. అలాగే పెద్దిరెడ్డి నిరంకుశ రాజ్యం నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం. పీలేరు బహిరంగ సభలో షర్మిల మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్దిరెడ్డి భారీగా అవినీతికీ పాల్పడారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. 10 ఏళ్లుగా బాబు, జగన్‌లు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని.. రాష్ట్ర హక్కుల కోసం ఎవరు పోరాడలేదని విమర్శించారు.

ప్రత్యేక హోదా సంజీవని లాంటిదని చెప్పుకొచ్చార. హోదా వచ్చి ఉంటే రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవని.. హోదా 15 ఏళ్లు కావాలని పట్టుబట్టిన బాబు.. హోదా అంటే జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు రాజీనామా చేస్తే ఎందుకు రాదో అని చెప్పిన జగన్.. అధికారంలోకీ వచ్చాక ఒక్కరి చేత కూడా రాజీనామా చెయ్యించలేదని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని.. మన చేతిలో చిప్ప పెట్టారని మండిపడ్డారు. జగన్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. వైఎస్ఆర్ హయాంలో రైతే రాజు అని.. రుణమాఫీ దగ్గర నుంచి మద్దతు ధర వరకు వైఎస్ఆర్ ఇచ్చారని గుర్తుచేశారు. వ్యవసాయానికి సబ్సిడీ పథకాలను వైఎస్ఆర్ అమలు చేశారన్నారు. జగన్ పాలనలో కనీసం పంట నష్టం జరిగితే పరిహారం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రిప్‌పై కూడా సబ్సిడీ లేదని.. ఇన్పుట్ సబ్సిడీని బంద్ చేసారన్నారు. జగన్ పాలనలో అప్పులేని రైతు లేడని షర్మిల అన్నారు. వైఎస్ఆర్ హయాంలో రేషన్ షాపుల్లో 11 రకాల వస్తువులు ఇచ్చేవారని.. ఇప్పుడు బియ్యం తప్పా అన్ని బంద్ అయ్యాయన్నారు. రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలు పెంచారని దుయ్యబట్టారు. ఒక చేత్తో ఇచ్చి.. ఇంకో చేత్తో గుంజుకుంటున్నారన్నారు. మట్టి చెంబు ఇచ్చి.. వెండి చెంబు గుంజుకుంటున్నారని విరుచుకుపడ్డారు. జగన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అని చెప్పి.. సర్కారే మద్యం అమ్ముతుందని.. ఇదేనా మద్య నిషేధం అంటూ నిలదీశారు. రాష్ట్రం అంతా మాఫీయా మయం అయ్యిందన్నారు. హత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు పెట్రేగిపోతున్నాయన్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు. టీడీపి, వైసీపీలకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని.. కాంగ్రెస్‌తోనే 10 ఏళ్లు హోదా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# పురంధేశ్వరికి బీజేపీ సీనియర్ షాక్ ఇస్తారా...?



అమరావతి,ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరి సీనియర్లను పక్కన పెట్టి వారికి టికెట్లు దక్కకుండా చేసింది అన్న బాధతో బీజేపీలో ఒక వర్గం ఉందంటున్నారు. విశాఖ ఎంపీగా లోక్ సభ నుంచి పోటీ పడాలనుకున్న సీనియర్ నేత రాజ్యసభ మాజీ ఎంపీ జీవీఎల్ నర సింహారావుకు టికెట్ దక్కలేదు. ఎక్కడో కడపలో ఉన్న సీఎం రమేష్ ని తెచ్చి అనకాపల్లి ఎంపీ సీటు ఇచ్చారు. దాంతో జీవీఎల్ వర్గం మండిపోతోంది అంటున్నారు. ఇక జీవీఎల్ కి టికెట్ రాకుండా చేశారు అంటూ విశాఖ లోక్ సభ పరిధిలో పోస్టర్లు ఫ్లెక్సీలు కూడా వెలిసాయి. అవన్నీ జీవీఎల్ అనుకూల వర్గాలు ప్రచారం చేస్తున్నాయని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే మరో ఇరవై నాలుగు గంటలలో నామినేషన్ల పర్వానికి తెర లేస్తూండగా జీవీఎల్ ఇంకా విశాఖ సీటు మీద ఆశలు వదులుకోలేదు అని అంటున్నారు. ఆయన తన వంతుగా ప్రయత్నాలు చేస్తుకు ంటూ వస్తున్నారు అని అంటున్నారు. ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు అని అంటున్నారు. ఈ విధంగా తనకు సీటు వచ్చేందుకు వీలున్న మార్గాలని ఆయన అన్వేషిస్తున్నారు అని అంటున్నారు. ఈ మేరకు ఆయన బీజేపీకి చెందిన ఉత్తరాది నేతలతో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. అదే విధంగా ఏపీలో సీనియర్లకు జరుగుతున్న అన్యాయం గురించి ఆయన వివరించే ప్రయత్నం చేస్తున్నారు అంటున్నారు. బీజేపీకి బలమున్న విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడం ఏంటి అని ఆయన బీజేపీ పెద్దల దృష్టికి తెస్తున్నట్లుగా చెబుతున్నారు. జీవీఎల్ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆయన ఉత్తరాది నేతలతో చర్చించడం ద్వారా బీజేపీకి విశాఖ సీటు దక్కేలా ఒత్తిడి తీవ్ర స్థాయిలోనే చేస్తున్నారు అంటున్నారు. ఏపీలో చూస్తే కొన్ని బీజేపీ సీట్లలో మార్పుల మీద ఇటీవల బీజేపీ నేతలు కూటమి నేతలతో మంతనాలు జరిపారు. ఈ ప్రతిపాదనలను వారు కేంద్ర పార్టీ ముందుకు తీసుకువస్తున్నారు. పనిలో పనిగా విశాఖ సీటు మార్పు విషయం కూడా అక్కడే ప్రస్తావించి తనకు అనుకూలం చేసుకోవడానికి జీవీఎల్ చూస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా చూస్తే ఇటీవల కొందరు బీజేపీ నేతలు జీవీఎల్ కి మద్దతుగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వద్దకు వెళ్ళి మరీ రాయబారం చేసిన సంగతిని గుర్తు చేస్తున్నారు. అలాగే స్థానికంగా ఉన్న జన జాగరణ సమితి జీవీఎల్ కి టికెట్ ఇవ్వాలంటూ నిరసన కార్యక్రమాలు విశాఖ అంతటా నిర్వహిస్తోంది. ఇక జీవీఎల్ విషయం చూస్తే ఆయన విశాఖ ఇలా వచ్చి అలా వెళ్ళిపోతున్నారు. ఆయన టీడీపీ కూటమి ప్రచారానికి రావడం లేదు అని అంటున్నారు. టీడీపీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న భరత్ కి మద్దతుగా జీవీఎల్ ప్రచారం చేయడం లేదు అని అంటున్నారు. అంతే కాదు ఆయన అంటీ ముట్టనట్లుగానే ఉంటున్నారు అని తెలుస్తోంది. ఎక్కువ సమయం ఆయన ఢిల్లీలోనే ఉంటున్నారని అంటున్నారు. మరో వైపు చూస్తే తనకు ఎంపీ టికెట్ రాకుండా చేశారు అన్న ఆగ్రహంతో ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు. అలాగే బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి పట్ల కూడా గుర్రుగా ఉంటున్నారని ప్రచారం అయితే సాగుతోంది. ఇవన్నీ పక్కన పెడితే నర్సాపురం ఎంపీ సీటు బీజేపీ నుంచి తీసుకుని టీడీపీలో చేరిన రఘురామ కృష్ణంరాజుకు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. అదే జరిగితే విశాఖ ఎంపీ సీటు కూడా బీజేపీకి దక్కేలా జీవీఎల్ చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతాయని అంటున్నారు. జీవీఎల్ పట్టు వదలని విక్రమార్కుడిగా చేస్తున్న ఈ ప్రయత్నాలలో ఆయనకు టికెట్ దక్కితే మాత్రం అనకాపల్లిలో బీజేపీ ఎంపీ అభ్యర్థిని మారుస్తారు అని అంటున్నారు. మొత్తానికి జీవీఎల్ చాలా సైలెంట్ గా ఉంటూ తనదైన శైలిలో షాకులు ఇచ్చేలా ఉన్నారని మాత్రం పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. చూడాలి మరి దీని పర్యవసానాలు ఎలా ఉంటాయో.

# ధాన్యం కొనుగోళ్లకు చురుకుగా ఏర్పాట్లు



హైదరాబాద్,ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పాటు, సిఎస్ సమీక్షించిన ఆదేశాల మేరకు అధికారులు రంగం సిద్ధం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అందబోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ ఉంచే వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందంటున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### గుణ నుంచి సింధియా నామినేషన్ దాఖలు

భోపాల్, కేంద్ర మంత్రి, బీజేపీ కీలక నేత జ్యోతిరాదిత్య సింధియా ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మధ్యప్రదేశ్‌లోని గుణ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. గుణ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సింధియా తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింధియా నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఆయన వెంట మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు స్థానిక బీజేపీ నేతలు ఉన్నారు. గుణ లోక్‌సభ స్థానానికి లోక్‌సభ మూడో విడత ఎన్నికల్లో

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com